



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 13 మే 2025 12 పేజీలు


# శిలాఫలకానికి రెండేళ్లు....
# పూర్తవడానికి ఎన్నేళ్లు..

- రెండేళ్లుగా కొనసా....గుతున్న "డబుల్" రోడ్డు పనులు
- నిర్లక్ష్య మరమ్మతు పనులు... ప్రమాదాలకు నెలవు.
- గడువు ముగిసిన పట్టించుకోని అధికారులు కాంట్రాక్టర్..






**సూర్య మల్యాల.**

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ నుండి పెగడపల్లి మం డల కేంద్రంకు వెళ్లే ప్రధాన రహదారి డబల్ రోడ్డు నిర్మాణం కోసం సిఆర్ఎఫ్ నిధు లుతో గత రెండేళ్ల క్రితం .. అప్పటి రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌తో కలిసి డబుల్ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం కొన్ని నెలల వరకు కూడ సంబంధిత కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టలేదు. నాయకుల ఒత్తిడితో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ పెగడపల్లి మండల కేంద్రం నుండి మల్యాల మండలం తక్కల్లపల్లి గ్రామం వరకు (మిగతా 2లో)



# రైతులను వెంటాడుతున్న అకాల వర్షం..
# అన్నదాతల అష్ట కష్టాలు

- ఉరుములో మెరుపులు ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు
- కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన ధాన్యం
- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు



**సూర్య గంభీరావుపేట**

రైతులను అకాల వర్షం వెంటాడుతోంది. సోమవారం సాయంత్రం ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంతో పాటు నర్మాల దేశాయిపేట తదితర గ్రామాల్లో కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండ ఉండి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమవుతోంది. వర్షం కురువదనే నమ్మకంతో రైతులు ధాన్యం ఆరబోస్తున్నారు. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో వర్షం పడటంతో ధాన్యం తడిసి పోయింది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి అన్నదాతలు నాన్న అవస్థలు (మిగతా 2లో)

### నిర్లక్ష్యపు శిశువులకు
# అండగా 'ఊయల'



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్ ఎంసీహెచ్ లో క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ప్రారంభం

2లో

### పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు
# పకడ్బందీ చర్యలు...

- తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల అవగాహన కల్పన
- పారిశుద్ధ నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందజేస్తాం.

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, డ్రైయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు. వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి(మిగతా 2లో)



### ఎస్.హెచ్.జీ. సభ్యులకు ఎరువులు,
# పురుగు మందుల దుకాణాలు

- 8 మహిళా సంఘాలకు లైసెన్స్‌ల పంపిణీ
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 2లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సూర్య

www.suryaa.com

మంగళవారం 13 మే 2025

# శిలాఫలకానికి రెండేళ్లు... పూర్తవడానికి ఎన్నేళ్లు...

(మొదటి పేజీ తరువాయి)

పనులు పూర్తి చేయగా తక్కలపల్లి నుండి మల్యాల బ్లాక్ వరకు మాత్రం మరమ్మతు ప్రక్రియలో భాగంగా కంకర పోసి అసంపూర్తిగా వదిలిపెట్టారు. దీంతో ప్రతినిత్యం పెగడపల్లి గొల్లపల్లి మండలాల ప్రజలు మల్యాల జగిత్యాల జిల్లా కేంద్రానికి పనుల నిమిత్తం ఈ రహదారి గుండ వెళుతుంటారు.. ఈ క్రమంలో రోడ్డు కంకర పోసి వదిలి పెట్టడంతో కంకర రాళ్లు ఎగిరి వచ్చి ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇంతే కాకుండా దుమ్ము ధూళితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శిలాఫలకం వేసి ముచ్చటగా రెండేళ్లు గడిచినప్పటికీ నేటికీ రోడ్డు మరమ్మతు పనులు అసంపూర్తిగా కొనసా....గుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ వేసిన తదనంతరం ఏడాదిలోపే పనులను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ గడువు దాటి రెండేళ్లు దాటిన నేటికీ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇంత తతంగం జరుగుతున్న సంబంధిత అధికారులు" మామూలోళ్ళ" లాగా మెదలడం గమనార్హం . అధికారులు రోడ్డు నిర్మాణ పనులపై నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు.. మరి ఇప్పటికైనా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ రోడ్డు నిర్మాణ పనులపై దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు...

(మొదటి పేజీ తరువాయి)

చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా డ్రైయిన్ లలో ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైయిన్ లలో నీటి ప్రవాహకం ఆటంకం ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పోడి చెత్త సేకరించడం జరుగుతుందని, మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని, ప్రజలు దీనిని గమనించి వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు.ప్రతివారం వార్డ్ అధికారులు వారి పరిధిలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని, మున్సిపాలిటీ కి సహకరిస్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు. ఒక వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దాని పై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని , రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు శిశువులకు అండగా 'ఊయల'

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ష్యంగా రోడ్లపై, కొత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్)లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) లో, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా, శిశు, సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారని అన్నారు. ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని,



ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించినప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాలనకునేవారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. శిశువులను రోడ్ల పైన, చెత్తకుప్పల పైన వదిలేయడం వల్ల మరణించే అవకాశం ఉందని, ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వదిలి వేసిన శిశువులను చట్టప్రకారం దత్తత ఇస్తారని వివరించారు. ఆపదలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. త్వరలో జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్ లో రైల్వేస్టేషన్లలోనూ ఊయల ప్రారంభిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఊయలను డీఎంహెచ్వో వెంకటరమణ, డీడబ్ల్యుఓ సరస్వతి ప్రారంభించారు.

# విద్యా వ్యాపారం చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

## - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణ%శీ%లో విద్యను వ్యాపారం చేస్తున్న, ఒక పేరుకు బదులుగా మరొక పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్ అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల పేరిట విద్య వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, అధికారుల అండదండలతోనే ప్రైవేట్ పాఠశాలల వారు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. శ్రీ కాకతీయ పేరుతో అనుమతి తీసుకుని శ్రీ చైతన్య అంటూ తల్లిదండ్రులను, పిల్లలను మోసం చేస్తున్న పాఠశాలపై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కార్పొరేట్ పాఠశాలు ప్రజలను ఫీజుల పేరిట దోపిడి చేస్తున్నాయని, అందులో పని చేసే టీచర్లకు కూడా సరైన వేతనాలు ఇవ్వడం లేదని కార్పొరేట్ పాఠశాలల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాధకృష్ణ, శివ, మహేష్, అరుణ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులను వెంటాడుతున్న అకాల వర్షం... అన్నదాతల అష్ట కష్టాలు...!

(మొదటి పేజీ తరువాయి)

పడుతున్నారు. అకాల వర్షానికి దీంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఈదురు గాలులకు నర్మాల గ్రామానికి వెళ్లే దారిలో చెట్టు విరిగి రోడ్డుపై పడింది.

# ఎస్.హెచ్.జీ. సభ్యులకు ఎరువులు పురుగు మందుల దుకాణాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇందిరా మహిళా శక్తి లో భాగంగా జిల్లాలోని ఎనిమిది మహిళా స్వశక్తి సంఘాలకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాల లైసెన్సు లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి కింద ఎస్హెచ్జీలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో జిల్లాలోని పలు సంఘాల బాధ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎనిమిది మహిళా స్వశక్తి సంఘాలకు లైసెన్సు లను పంపిణీ చేశారు.వేములవాడలోని శ్రీ ధనలక్ష్మి మండల సమాఖ్య సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్, ముస్తాబాద్ లోని గాయత్రి గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, బోయినపల్లి మండలం విలాసాగర్గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, వేములవాడ శివరామ్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, కోనరావుపేట విశ్వదర్శిని గ్రామ సమాఖ్య సంఘం, గంభీరావుపేట విజయలక్ష్మి గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట భాగ్యశ్రీ గ్రామైక్య సంఘం, తంగళ్ళపల్లి వినాయక పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారికి విక్రయాల లైసెన్సులు అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీ కోసం శివాలయంలో పూజలు

**సూర్య జమ్మికుంట**



భారత సైనిక త్రివిద దళాలకు మద్దతుగా వారి క్షేమార్థం జమ్మికుంట శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భారత దేశ త్రివిధ దళాలకు మద్దతుగా వారికి సంపూర్ణ దైవానుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తూ జమ్మికుంట లోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా 108 లీటర్ల ఆవుపాలతో 108 కొబ్బరికాయలతో ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇది యుద్ధం కాదని ధర్మం కోసం దేశ గౌరవం కోసం పోరాటమని మన ఐక్యత మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు పాకిస్తాన్ కు భారతదేశం ఏంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చిందని భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇదని అందుకే మన త్రివిధ దళాల సైనికులకు శ్రీ విశ్వేశ్వర స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి మరింత శక్తి యుక్తులను వారికి ప్రసా దించి ఉగ్రమూకులను తుద ముట్టించి భారత దేశం విజయపతానికి దూసుకెళ్లాలని ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఆ విశ్వేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన పుర ప్రముఖులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు భవాని భజన మండలి సభ్యులు పాల్గొన్నారు

# క్రీడాకారులకు జెర్సీలు, బ్యాట్ ల పంపిణీ

**సూర్య, చొప్పదండి**




చొప్పదండి లో ప్రతి సంవత్సరం నిర్వహించే చొప్పదండి ప్రీమియర్ లీగ్ 4వ సీజన్ సందర్భంగా పట్టణంలోని 4వ వార్డ్ టీమ్ సభ్యులకు బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ టీ షర్ట్స్, బ్యాట్స్ అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంత్సరాలుగా వేసవి సెలవుల్లో సిపిఎల్ ప్రారంభించి పట్టణ ప్రజలకు, క్రీడాకారులకు, క్రికెట్ అభిమానులకు మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు.సిపిఎల్ ప్రారంభమైన మూడు సీజన్లకు గాను రెండు సీజన్లలో కప్ 4వ వార్డ్ కే రావడం 4వ వార్డు కౌన్సిలర్ గా సంతోషంగా ఉందన్నారు. ఈ సీజన్ లో కూడా క్రీడాకారులు బాగా రాణించి మరోసారి కప్ సాధించాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో మంచికట్ల మల్లేష్, తాడూరి రామకృష్ణ, కోటగిరి ప్రశాంత్ నిర్వహకులు మరిమడ్ల రాజిరెడ్డి, రొడ్డవెని తిరుపతి, మరిమడ్ల మహిపాల్, పిట్టల సందీప్,4వ వార్డ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 13 మే 2025 3


# కాంగ్రెస్ పార్టీ పట్టణ వార్డ్ ఇన్చార్జిల నామినేషన్ల స్వీకరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్ర పిసిసి ఆదేశాల మేరకు సిరిసిల్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కసరత్తు మొదలైంది.గ్రామస్థాయి నుండి మొదలు కొని జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాల్లో అభ్యర్థుల ఎంపిక కోసం ప్రక్రియ మొదలైంది.రాష్ట్ర పిసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ఇద్దరు ఇన్చార్జిలను పంపించారు. ఇప్పటికే జిల్లా స్థాయి నుండి మొదలుకొని మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ సమావేశాలు నిర్వహించి వారి నుండి పలు సలహాలు సూచనలు స్వీకరించారు.సిరిసిల్ల నియోజకవర్గం



లోని అన్ని మండలాల,గ్రామాల బ్లాక్ స్థాయి కమిటీల ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు.తాజాగా సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 39 వార్డులలో వార్డ్ అధ్యక్షుల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నిక కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. నేటితో దరఖాస్తుల స్వీకరణ ముగియనుంది.ఇట్టి దరఖాస్తులను పరిశీలించి పిసిసి ఇన్చార్జి కు లిస్టు పంపించారు.దేశంలోనే మొట్టమొదటిసారిగా గుజరాత్ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని విభాగాల్లో అభ్యర్థుల ఎంపిక చేసి పార్టీ బలోపేతం చేసేలా కృషి చేయడం జరిగిందని దేశంలో రెండవ రాష్ట్రంగా తెలంగాణను ఎంచుకొని ఇక్కడ అదే తరహాలో ప్రక్రియ మొదలు పెట్టినట్లు సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి ఫక్రుద్దీన్,రామకృష్ణ తెలిపారు.కార్యకర్తల అభిప్రాయం మేరకే గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని వారు తెలిపారు.

## దేశవ్యాప్త మే 20వ తేదీన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**- జిల్లా సిఐటియు పిలుపు**

**సూర్య బోయినపల్లి**




బోయిన్పల్లి మండల కేంద్రంలో పవర్లూమ్ కార్మికుల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను వెనక్కు తీసుకోవాలని,కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, మే 20వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని రంగాల కార్మికులు ఉదయం 10 గంటల వరకు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జిల్లాలో పనిచేస్తున్నటువంటి కార్మికులందరూ పాల్గొనాలని జిల్లా సిఐటియు పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి కోడం రమణ, మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, అలాగే మండల కేంద్రం పవర్లూమ్ కార్మికులు దు స జనార్ధన్, శ్రీపతి దేవయ్య, శ్రీపతి రవీందర్, తడు కు రామాంజనేయులు, సిరిపురం ఉపేందర్, దూస మల్లేశం, దేవ సాని శ్రీనివాస్, వేముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి

**సూర్య చందుర్తి**



బుద్ధ పూర్ణిమ సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలోని గౌతమ బుద్ధుని విగ్రహం వద్ద చందుర్తి "జనతా గ్యారేజ్" ఆధ్వర్యంలో సోమవారంరోజున గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ పులి రేణుక సత్యం గౌడ్,విగ్రహ దాత ఎన్నారై మోతే బాబు, హాజరై గౌతమ బుద్ధుని విగ్రహానికి గ్రామపుర ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచం మొత్తానికి ఆదర్శనీయమని అన్నారు.అనంతరం విగ్రహ దాత మోతే బాబును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనతా గ్యారేజ్ యజమాని మహమ్మద్ అజీమ్, కత్తి తిరుపతి గౌడ్, గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్, పిట్టల బాబు,ఓరగంటి విజయ్, మహమ్మద్ జాకీర్, దీవకొండ ప్రవీణ్ రావు, అమృత తుల్య మధు, నక్క యాకూబ్, మేడిశెట్టి మధు పాల్గొన్నారు.

## మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**- కోడం రమణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**




కార్మిక హక్కులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం కాల రాస్తుందని,మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో దేశంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,సిరిసిల్ల మున్సిపల్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కార్మిక చట్టాల,హక్కుల పరిరక్షణ కోసం మే 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సిరిసిల్ల మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుల్తాన్ నర్సయ్య, కార్యదర్శి కాసారపు శంకర్,నాయకులు ఏల్పుల బాలయ్య, దేవరాజు, మల్లేశం,రాజయ్య,నరేష్, అర్జున్,మమత,లచ్చవ్వ, ఉమ,రమ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా హరిత సేన...

**- మొక్కలు నాటిన యూట్యూబార్ బుర్ర శోభ సోము**

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరిత సేనలో పాల్గొని కరీంనగర్ జిల్లా కమన్ పూర్ లోని వారి ఇంటి నివాసంలో తమ సహచర స్నేహితులతో కలిసి మొక్కలు నాటిన యూట్యూబర్ బుర్ర శోభ సోము. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం రానున్న భావితరాల భవిష్యత్తు బాగుండాలని ఇప్పటి నుండే పెద్ద ఏత్తున మొక్కలు నాటాలని గొప్ప పథకం తీసుకువచ్చిన మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్‌కి అభినందనలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నటి పర్యావరణాన్ని కాపాడాలని కోరుకుంటూ మాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పద్మ, వినిత, దివ్య,హిమజ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థి సామాగ్రి వితరణ

**సూర్య. ఇల్లంతకుంట**

మండలంలోని రేపాక గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన రొండ్ల అమరేందర్ రెడ్డి (యూఎస్ఏ) పూర్వపు విద్యార్థి రూ. 10 వేల విలువ చేసే సామగ్రి బీరువా, గోడ గడియారలను ప్రధానో



పాధ్యాయులు ఏ.రేవతి దేవి కి,స్కూల్ అసిస్టెంట్ సింగిరెడ్డి వీరారాడ్డీల చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. విద్యార్థి తండ్రీ చంద్రారెడ్డి,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా దరఖాస్తులు పరిష్కరించాలి

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా స్పందించారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై శ్రీ వేణుగోపాలస్వామి

**- భక్తులతో కిటకిటలాడిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనపురి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం ఆలయంలో మంగళదని సుప్రభాతం,భగవతారాధన,బాల భోగము తీర్థ గోష్టి యాగశాల ప్రవేశము, నిత్య హెూమము బలిహోరము ఘనంగా నిర్వహించారు. శ్రీ వేణుగోపాల స్వామి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## బుద్ధ పౌర్ణమి వేడుకలో పాల్గొన్న చల్మెడ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో గల చార్వాక ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బుద్ధ పౌర్ణమి వేడుకలలోబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై బుద్ధుని ఫోటోకు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయన వెంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, చార్వాక ట్రస్ట్ వ్యవస్థాపకులు దప్పుల అశోక్, నాయకులు ఇస్మాయిల్పాషా, చార్వాక ట్రస్ట్ వృద్ధులు, స్థానికులు తదితరులు ఉన్నారు.

## ఇంటి ఆవరణలో మొక్కలు నాటిన కానిస్టేబుల్ చిచ్చుల వరుణ్ రాజు నిత్య

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరిత సేనలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో వారి ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటిన కానిస్టేబుల్ వరుణ్ రాజు నిత్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రారంభించిన హరిత సేన కార్యక్రమం బాగుందని సంతోష్ కుమార్‌కి ధన్యవాదాలు తెలియజేస్తూ పెళ్లి రోజు పురస్కరించుకొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందని, అలాగే మీరు కూడా పర్యావరణ పరిరక్షణ కోసం మీ వంతుగా పాటు పడలని కోరుకుంటున్న.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారి కుంటుంబ సభ్యులు,హరిత సేన సభ్యులు,కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు ఎన్నికల వరకే, అభివృద్ధి నిరంతర ప్రక్రియ

### - పల్లె దవాఖానాలతో ప్రజలకు మెరుగైన వైద్యం -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

రాజకీయాలు ఎన్నికల వరకే అని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం అయోధ్య, అల్లీపూర్ గ్రామాలలో ఒక్కో గ్రామం లో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానలను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభం చేశారు.అయోధ్య పల్లె దవాఖానకు స్థలం ఇచ్చిన భూదాతలు ప్రభాకర్ రెడ్డి,శ్రీరంగ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,వినోద్ రెడ్డిలను ఎంఎల్ఏ ఘనంగా సత్కరించారు.అలాగే గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా మంజూరైన 10 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన ఎడమల పురుషోత్తం రెడ్డికి గుండె శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అల్లీపూర్ గ్రామంలో ఉపాధి హామీ నిదులతో సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి గ్రామ వార్డు మహిళలు,ప్రజలు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగం వచ్చాక చికిత్స కన్నా, రోగం రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం అన్నారు.సేవ ద్వారానే వైద్యులకు ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని,టీకాల విషయంలో ప్రజలు



నిర్లక్ష్యం చేయకూడదన్నారు.పల్లె దవాఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ,జగిత్యాల లో మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి రాష్ట్రంలోనే మొదటి అనుమతి జగిత్యాలకు వచ్చిందన్నారు.14 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయనీ,త్వరలోనే ప్రారంభం కానుందని ఆయన అన్నారు.ప్రజల అవసరాల నిమిత్తం ప్రజల డబ్బు ప్రజలకు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం ప్రజా ప్రతినిధుల భాధ్యత అన్నారు.జగిత్యాల జిల్లా కు 16 మంజూరు కాగా, జగిత్యాల నియోజకవర్గం లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 14 పల్లె దవాఖానాలు మంజూరు అయ్యాయనీ, వైద్యానికి, విద్యకు హబ్‌గా జగిత్యాల మారిందనీ ఎమ్మెల్యే అన్నారు.జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,రాజకీయాలు ఎన్నికల వరకే అని, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరవుతాయని,పునాది దశలోనే లక్ష రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అవుతా యన్నారు.200 యూనిట్ల కరెంటు, వ్యవసాయానికి ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు.ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేయటం జరిగింది అన్నారు. ఉపాధి హామీ,ఎస్సీ సబ్ ప్లాన్ లలో భాగంగా ప్రతి పల్లెలో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్,ఉప వైద్యాధికారి శ్రీనివాస్,ఎంపీడీవో చిరంజీవి,డి.ఈ. మిలింద్,ఎంపీఓ సుష్మా,పాక్స్ చైర్మన్లు రాజిరెడ్డి,ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, నాయకులు గన్నె రాజిరెడ్డి,కోల శ్రీనివాస్, రవీందర్ రావు,గంగ్ర రమాదేవి అచ్యుత రావు, మాజీ సర్పంచ్ లు జీవన్ రెడ్డి,కొండల్ రెడ్డి శారద,మాజీ ఎంపీటీసీ రవీందర్,రవీందర్,సురేష్ గౌడ్,తిరుపతి,రాజు, శ్రీనివాస్,అత్తినేని రాజన్న, ముఖీద్,వెంకటేష్,రత్నాకర్ రావు, ఎలుముల భూమయ్య,జగన్,ప్రశాంత్,వేణు,జగదీష్,రాజలింగం,సంజీవరావు, సతీష్, సురేష్, నరేష్, అజాజ్, గ్రామ,మండల నాయకులు,మాజీ సర్పంచులు, మహిళలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### - హాజరైన ఎంఎల్ఏ సంజయ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**

వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య,మేళా తాళాల నడుమ,భక్తుల భగవాన్ నామస్మరణ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు రాయికల్ మండలంలోని మూటపల్లి భూపతిపూర్ గ్రామాల్లో కన్నుల పండుగగా జరిగాయి.ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భూపతిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు తిరునగరి వెంకట గోపాల్, ముటపల్లిలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎట్టి





బ్రహ్మోత్సవాలకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అతిథులను ఘనంగా సత్కరించారు. మూటపల్లి గ్రామంలో జాతర మహోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదానం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు బెక్కం తిరుపతి,జక్కుల చంద్రశేఖర్,వైస్ యంపిపి యాచమనేని మహేశ్వర్ రావు,నాయకులు మండ రమేష్,గుర్రం మహేందర్ గౌడ్,ఆరే శ్రీనివాస్,తిరుపతి,రాజేశం గౌడ్, గంగారాం,రమేష్,అర్చకులు రామకృష్ణ,శ్రీధర్, భూపతిపూర్ జాతర నిర్వాహకులు నూకల గంగాధర్,బోగ రాజశేఖర్, వంశీ, గ్రామ యువత, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ సూర్య ధన్వంతరి బ్రహ్మోత్సవాలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో సప్తమ బ్రహ్మోత్సవములు భాగంగా ఐదవ రోజు సోమవారము ఉదయం 10 గంటలకు



ఆరోగ్య హోమము జరిగినది. బ్రహ్మోత్సవములు ఘనంగా విజయవంతముగా ముగిసినాయని ఫౌండర్ & చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న తెలియజేసారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు పాలెపు శంకర్ అరుణ, గంగాధర్ విజయ, వోద్నాల శ్రీనివాస్, వడ్లగట్ట శంకర్, భారతాల రాజసాగర్ పాల్గొన్నారు.

## నాన్న వచ్చేయి లఘు చిత్రంను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి రాము

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

కృష్ణ చైతన్య ట్యూన్స్ యు ట్యూబ్ చానెల్ వారు నిర్మించిన అక్కినపెల్లి సతీష్ దర్శకత్వం వహించిన "నాన్న వచ్చేయి" లఘు చిత్రం పోస్టర్‌ను,



చిత్రాన్ని జిల్లా విద్యాధికారి కె.రాము సోమవారం విడుదల చేశారు. ఆటల కోసం చదువును, చదువు కోసం ఆటలను నిర్లక్ష్యం చేయకూడదు పిల్లలకు ఆటలు చదువు రెండు ముఖ్యం అనేది ఈ షార్ట్ ఫిలిం ఉద్దేశ్యం.ఈ షార్ట్ ఫిలిం ప్రాథమిక పాఠశాల ఆలూరు మండల రాయికల్ విద్యార్థులు నటించగా ఆ పాఠశాలలో చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## వైభోపేతంగా గంగా మాత వార్షికోత్సవం

**సూర్య-కోరుట్ల రూరల్**

ఐలాపూర్ గ్రామంలోని గంగా మాత ఆలయంలో ఇరవై ఐదవ వార్షికోత్సవం గంగపుత్రుల ఆధ్వర్యంలో వైభోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ముక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారికి ఒడిబియ్యం, సారెలు సమర్పించి



మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదానం నిర్వహించారు. భక్తులు గంగ పుత్రులు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నర్సుల దినోత్సవం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని మోతెవాడ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సోమవారం నర్సుల దినోత్సవాన్ని వైద్య సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి లక్ష్మణ్ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి వైద్య సిబ్బందికీ తినిపించి సెలబ్రేట్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్స్ సృజన్ కుమార్, సంఘశీల, సిఓ మధుకర్, దివ్యభారతి, సురేష్ నాయక్, ఏఎన్ఎంలు మాదేశి శిరీషా, పద్మ, జ్యోతి, నాగరాణి, ఉజ్వల, భారతి, రాధిక, సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోధూర్‌లో ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలంలోని గోధూరు గ్రామంలో కళాశక్తి గోధూరు వారి ఆధ్వర్యంలో గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉన్న బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి,మిఠాయిలు పంచి



ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, సినీ నటులు గోధూరు మురళి, మాజీ ఎంపీపీ, జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, విడిసి అధ్యక్షులు ఎడపల్లి స్వామి, మెటుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్,ఐంటి రాజేష్,ఇంద్రాల గంగాధర్, రాజేందర్, బూరం నారాయణ, తెలుకంటి గంగాధర్,నర్సయ్య,సాత్పడి పురుషోత్తం,కోటగిరి క్రాంతికుమార్, రొయ్యల సత్యం,బూరం మురళి,కాంప్లెక్స్ స్కూల్ సమ్మర్ క్యాంప్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు మానేసిన విద్యార్థులను గుర్తించాలి

### - మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్

**సూర్య-కథలాపూర్**



టాస్‌లో ఆరవ తరగతి నుండి పదవ తరగతిలోపు బడి మానేసిన విద్యార్థులను గుర్తించి ఎంఈవో కార్యాలయంకు పంపించాలని మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని ఐకెపి కార్యాలయంలో ఎంపిడివో శంకర్, ఐకెపిఏపిఎం నరహరితో సమావేశమై మాట్లాడారు. వివో, వివోలకు ఉల్లాస్, టాస్‌ పై వివరించారు. అల్లాస్‌లో భాగంగా 15 నుండి 60 సంవత్సరాల వయస్సు గల చదువురాని వారిని గుర్తించి ఈ నెల 25 లోపు, టాస్‌లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఉల్లాస్,టాస్ సర్వే పూర్తయిన తరువాత వారికి జూన్ ఒకటో తారీఖు నుండి క్లాసులు ప్రారంభమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిసిలు అంజయ్య, అశోక్, రాజేందర్, విజయ నిర్మల, సిఆర్‌పిలు తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు

### - అదనపు కలెక్టర్ డి. వేణు - ప్రతి రోజు 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి

### - ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్ద కాల్వల, ములసాల గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా



వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా గౌతమ బుద్ధుడి బోధనలు ఆచరణలోకి వచ్చాయి

### - ఎమ్మెల్యే విజయ రమణ రావు - బౌద్ధ క్షేత్రం వరకు తారు రోడ్డు నిర్మాణానికి కృషి

**సూర్య ఎలిగేడు**

ప్రపంచ వ్యాప్తంగా గౌతమ బుద్ధిడి బోధనలు కరీనాత్మకంగా ఉన్నాయని ఎమ్మెల్యే చింతకుంట విజయ రామణ రావు అన్నారు. సోమవారం రోజున ఎలిగేడు మండలంలోని దూళికట్ట బౌద్ధ క్షేత్రంలో 2569 గౌతమ బుద్ధ పూర్ణిమ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడి ఆలోచన విధానాన్ని ఆచరించడం అభినందనీయమని వారి ఆశయాలు నేడు ప్రపంచవ్యాప్తం



గా కొనసాగుతున్నాయని అన్నారు. బుద్ధ క్షేత్రానికి రావడానికి రహదారి సరిగా లేదని తెలిపారని, రానున్న రోజులో తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బుద్ధ పూర్ణిమ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేవా శ్రీనివాస్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నేత్ర, అవయవ, శరీర, దాతల సంఘం సహకారంతో తన మరణానంతరం అవయము దానం చేస్తానని ముందుకు రావడంతో వారికి అవయదన పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ మత సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తానుకు ధీటైన జవాబిచ్చిన ప్రధాని నరేంద్రమోదీ

### - బిజెపి నేతలు సంజీవరెడ్డి, సంధ్యారాణి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడికి భారత ప్రభుత్వం ధీటైన జవాబు ఇచ్చిందని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. సోమవారం రామగుండం నియోజకవర్గంలోని మూడు మండలాలకు అధ్యక్షులను ప్రకటించిన ఆయన రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణితో కలిసి మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్రమోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు భారత ప్రజలకు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని తెలిపారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే బిజెపితోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్న ఆయన, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతంపై దృష్టి సారించినట్లు ప్రకటించారు. అనంతరం ఎన్టిపిసి మండల అధ్యక్షుడిగా మిట్టపల్లి సతీష్ కుమార్, తిలక్ నగర్ మండలాధ్యక్షుడిగా ఐత పవన్ కుమార్, 8వ కాలని అధ్యక్షులుగా ఆకుల శశికుమారును నియమించారు. నూతన బాధ్యులు సమిష్టిగా పని చేసి రానున్న రామగుండం కార్పొరేషన్ ఎన్నికలలో కమలం జెండా ఎగి రేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోమల మహేష్, గాండ్ల ధర్మపురి, మూకిరి రాజు, తోట కుమారస్వామి, మచ్చ విశ్వాస్, వివిధ మండలాల అధ్యక్షులు అపర్ణ, గుండబోయిన భూమయ్య, కన్నూరి భాస్కర్, మారేపల్లి శ్రీనివాస్, లింగంనాయక్, పొట్ల వెంకటేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ కొరకు నిర్వహించే పాలీసెట్ 2025 ఏర్పాట్లు పూర్తయినట్లుగా జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె లక్ష్మీ నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆరు సెంటర్లలో మొత్తం జిల్లాలో 2488 మంది విద్యార్థులు హాజరైతునట్లు పరీక్ష నిర్వహణకు సంబంధించిన సెంటర్ల ఏర్పాట్లన్నీ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మీ నరసయ్య సందర్శించారు. జిల్లా కలెక్టర్ నుండి రెవెన్యూ డిపార్ట్మెంట్,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్లకు పరీక్ష నిర్వహణ సజావుగా జరుగుటకు కావలసిన ఏర్పాట్లులో సహకరించవలసిందిగా ఆదేశాలు వెళ్లాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించబడునని, విద్యార్థులను ఒక గంట ముందు నుండే పరీక్ష హాలులోకి అనుమతించబడునని, విద్యార్థులు హాల్ టికెట్లు, పెన్సిల్, పెన్‌తో సహా పరీక్ష సెంటర్‌కి గంట ముందుగానే చేరుకోవాలని 11 గంటలకు ఒక నిమిషం లేట్ అయిన పరీక్షకు అనుమతించడం జరగ దని తెలిపారు. కావున విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రంకి చేరుకొ నుటకు తగిన జాగ్రత్త తీసుకోవాల్సిందిగా విద్యార్థులకు వారి తల్లిదండ్రుల కు సూచించారు.

## సుల్తాన్ పూర్‌లో భూ భారతి సదస్సు

**సూర్య ఎలిగేడు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై జిల్లాలో ఎలిగేడు మండలమును పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. ఈనెల 5వ తేదీన ప్రారంభమైన రెవెన్యూ సదస్సులలో ఇప్పటివరకు నిర్వహించిన గ్రామాల్లో ఎలిగేడు, బురహాన్ మియాపేట, లాలపల్లి, నర్సాపూర్ నారాయణపల్లి, దూళికట్ట, సుల్తాన్‌పూర్ నేటికి 799 రైతులు భూ సమస్యలపై దరఖాస్తులను అధికారులకు అందజేశారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజా సమస్యల కొరకు ప్రజావాణిలో ప్రజలు పెట్టుకునే అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం శాంతి నగర్‌కు చెందిన రాజమణి చందపల్లి శివారులో గల సర్వే నెంబర్ 645లో 100 చదరపు గజాల భూమి ప్రభుత్వం తమకు కేటాయించిందని, అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు తమకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామానికి చెందిన రాజు సర్వే నెంబర్ 113ఏ/1లో ఉన్న ఎకరం 3 గుంటల భూమి తన తండ్రి పేరు మీద ఉందని,తెల్ల కాగితాలపై సంతకం తీసుకొని తన తండ్రి భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

### - సిపిఎం మండల కార్యదర్శి అశోక్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సోమవారం పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ డి. వేణుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సిపిఎం పార్టీ పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షంతో ఐకెపి సెంటర్లలోని ధాన్యం తడిసి అనేకమంది రైతులు నష్టపోయారని తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో టార్గఫలిన్‌లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని అన్నారు. హమాలీల సంఖ్య పెంచి కొనుగోలను వేగవంతంగా పూర్తి చేయాలని వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. బూడిద గణేష్, మోదుంపల్లి శ్రావణ్, మంథని అశోక్, రాజేందర్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో వైశాఖ మాస పౌర్ణమి ప్రత్యేక పూజలు

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నృసింహస్వామికి వైశాఖ మాస పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు కంజర్ల రామాచార్యులు, కొండపాక శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి చందనోత్సవం, పంచామృత అభిషేకం, విశేషణ అలంకారణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## జేఎన్టీయూలో ప్రశాంతంగా ముగిసిన ఇసెట్ పరీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఇసెట్ పరీక్ష సోమవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా ముగిసింది. ఆన్‌లైన్ పద్ధతిలో ఉదయం జరిగిన పరీక్షలో 100 మంది విద్యార్థులకు 5 గురు గైర్హాజర్ కాగా 95 మంది పరీక్ష రాసినట్టు ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# డిగ్రీ కళాశాల ల పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

## - జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**సూర్య జగిత్యాల**

ప్రయివేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదని జెడ్పిమాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. డిగ్రీ విద్యార్థులు, యాజమాన్యం సమస్యలు దృష్టిలో ఉంచుకొని వాటి పరిష్కారం చేయాలనీ కోరుతూ బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరెట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బీ ఎస్ లత ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ శాతావాహన యూనివర్సిటీ పరిధిలో విద్యార్థులు, యాజమాన్యం తీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కళాశాల కు సంబంధించిన 6వ సెమిస్టరు పరీక్షల నిర్వహణపై తీవ్ర గందరగోళం ఏర్పడిందన్నారు. ఈ నెల 14 నుంచి పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడం, నేటికీ హాల్ టికెట్ లు రాక ఇబ్బందులు ఎదుర్కోవడం తో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నరన్నారు. యూనివర్సిటి వైస్ ఛాన్స్



లర్ మొండి ప్రవర్తన కారణంగా ఇలాంటి పరిస్థితి ఏర్పడిందనే ప్రచారం సాగుతుందన్నారు. ఇలాంటి వైఖరి సరికాదని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోయి పరిష్కారం కోసం ప్రయత్నం చేయడంలో వైస్ ఛాన్స్ లర్ విఫలం అయ్యారని ఆరోపించారు. ప్రభుత్వం సైతం మొండి వైఖరి విధానం కాకుండా విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం కు పెండింగ్ బిల్లులు చెల్లించడం తో పాటు, విద్యార్థుల పరీక్ష ల నిర్వహణపై పునః పరిశీలన చెయ్యాలని కోరారు. ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులు తమ పంతం నెగ్గించుకునేందుకు యాజమాన్యం లను బెదిరించడం, విద్యార్థులని ఒత్తిళ్లకు గురి చేయడం సరికాదన్నారు. యాజమాన్యం, విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉండి, ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉంటామని వసంత స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల స్పందించిన జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ తో ఫోన్ లో మాట్లాడగ, ప్రభుత్వం నిర్ణయం అని దీనికి యూనివర్సిటీ తరుపున చేసేది ఏమి లేదని పేర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేయాలనీ వసంత విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేష్, అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, రాయకల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, కో ఆర్డినేటర్ శ్రీధర్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు, చింత గంగాధర్, రిజ్వాన్, హరీష్, ప్రణయ్, ప్రతాప్, భగవాన్, సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి,సైన్యానికి హాని కలగవద్దని 108 కళాశాలతో దుర్గాదేవికి అభిషేకం

**సూర్య,రాయికల్**



భారతదేశానికి,దేశ సైనికులకు ఉగ్రవాదుల నుండి ఎలాంటి హాని కలుగకూడదని,ఎలాంటి ప్రాణాపాయం జరగకుండ చూడాలని కోరుతూ మండలం లోని మైతాపూర్ గ్రామ శివారులోని శ్రీగిరి గుట్టపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి మూలవిరాట్ కు ఆలయ అర్చకులు క్యాషనూరి మఠం జగదీశ్వర్ ఆధ్వర్యంలో 108 కళాశాలతో పంచామృతాల అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సర్వ శుభములతో విజయ కేతనం ఎగురవేయాలని, ఉగ్రవాదులు అంతం కావాలని,దేశ సరిహద్దుల్లోని జవాన్లకు లోకమాత దుర్గాదేవి యొక్క ఆశీస్సులను అందించాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మహిషాసుర మర్దిని అవతారం ఎత్తి రాక్షసులను అంతమొందించినట్లు అమ్మవారి అనుగ్రహంతో భారత జవాన్లు ముష్కరులను ఏరివేయాలన్నారు. అభిషేకానంతరం అమ్మవారికి మహా నైవేద్యాన్ని సమర్పించి, మంగళహారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భూస గంగ మల్లయ్య,సభ్యులు బాలయ్య,లింగారెడ్డి, గంగారం, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి,తిరుపతి,భక్తులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ లోని కొండారెడ్డి పాలెంకి చెందిన మాచానూరు కొండయ్య అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతు ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డాడు. ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆ వ్యక్తి పై కేసు నమోదుచేసి కోర్టు లో హాజరుపరచగా స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కరుణాకర్ కొండయ్య కు 2 రోజుల జైలు శిఆక్ష విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ మల్లేష్ సూచించారు.

# మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

## - అధ్యక్షుడిగా నమ్మాద్రి

**సూర్య మెట్‌పల్లి:-**



మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ (డబ్ల్యూ జె) వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. నూతన అధ్యక్షుడిగా నాంపల్లి నమ్మాద్రి (ఆంధ్ర జ్యోతి మండల్ రిపోర్టర్), ఉపాధ్యక్షుడిగా పుల్ల శ్రీనివాస్ (10టీవీ), ప్రధాన కార్యదర్శిగా మెన్నేని వేణురావు, సంయుక్త కార్యదర్శి బెజ్జారాపు నవీన్, కోశాధికారిగా ముదాం శ్రీనివాస్,గౌరవ సలహాదారులు అల్లాల శంకర్, సౌకత్ అలీ, కోరుకంటి విజయ్, కార్యనిర్వహణ సభ్యుడు అనుపురం సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవాధ్యక్షుడు సౌడల కమలాకర్ తెలిపారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు అరిసె రాజేష్, ఏనుగందుల గోపి గౌడ్, అల్లే సంతోష్, గొల్లమడ స్వరూప్ కుమార్, రాచమల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను సోమ వారం వేములవాడ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు పరామర్శిం చారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మండల కేంద్రంలో పల్లికొండ అజయ్,మల్యాల శేఖర్ కుటుంబాలను, చింతకుంట,రాజారాం తాండా గ్రామాల్లో ప్రమాదాలకు గురైన కుటుంబాలను పరామర్షించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాజి జెడ్పీటీసీ నాగం భూమయ్య,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మామిడి పెల్లి రవి, గండ్ర కిరణ్ రావు, బొడ్డు బాలు, మల్యాల రమేశ్,ఎండీ రఫీ, కల్లెడ శంకర్, దొప్పల జలందర్, వెగ్యరపు లింబాద్రి, జెల్ల వేణు, రామాంజనేయులు, ముస్కరి కిరణ్, సంతోష్, బెజ్జంకి కరుణాకర్ రావు, ముజీబ్,గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# సబ్సిడీ పై జీలుగా విత్తనాలు

**సూర్య ఎలిగేడు**

మండలం లోని 12 గ్రామాలకు చెందిన రైతులకు సబ్సిడీ పై పచ్చిరోట్ట (జీలుగ) విత్తనాలు అందు బాటు లో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమాపతి ఒక ప్రకటన లోతెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎలిగేడు, ధూళికట్ట లో నిల్వ ఉన్నాయన్నారు. 800 బస్తాలు ఒక్కో బస్తా 30 కిలోలు, సబ్సిడీ మినహా రైతు చెల్లించవలసిన బస్తా ధర రూ. 2137.50 కాగా రెండు ఎకరాలకు బస్తా సరిపోతుందని, కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తో వెళ్లి సహకార సంఘాలు, ఆగ్రోస్ నందు లభ్యం అవుతాయాని పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**సూర్య - కథలాపూర్**



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సోమ వారం మండల బిజెపి పార్టీ ఆద్వర్యంలో ఎంపిడిఓ శంకర్ కు వినతి పత్రం అందజేశారు. బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల ను ఇవ్వాలని ఎంపిడిఓ ను కోరామని అన్నారు. ఈ సందర్భంగా బిజెపిపార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్య నారాయణ, రాచమడుగు వెంకటేశ్వర రావు, నరెడ్ల రవి, కథలాపూర్ మహేష్, గడ్డం జీవన్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, మల్యాల శ్రీకర్,కోరుట్ల రాజేష్ తదితరులు ఉన్నారు.

# బుద్ధ శాంతి గ్రహీతకు ఘన సన్మానం

**సూర్య - కథలాపూర్**



అంతర్జాతీయ బుద్ధ శాంతి అవార్డు గ్రహీత శ్రీ గద్దె నరహరిని మండలంలోని చింతకుం ట గ్రామంలో సోమ వారం ఘనంగా జ్ఞాపిక తో సన్మానించారు. ఈ సంద ర్భంగా మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్య నారాయణ మాట్లాడుతూ మా కామాఖ్య దవాఖాన ఎండి నరహరి రెండవసారి ఈ అవార్డు దక్కడం అయన చేసిన సేవలే నిదర్శనమని అన్నారు. ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని, సమాజ సేవలో మునిగి తేలాలని కొనియాడారు. ఆనంతరం మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ ఎంపీటీసీ బొడ్డు బాలు లు ఆయనను అవార్డు గ్రహీత ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమ దేవేందర్,పోకతోట రాజన్న,అర్జున్,శ్రీనివాస రెడ్డి, పరమేశ్వర్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు సుజీత్ రావు సన్మానం

**సూర్య మెట్‌పల్లి:-**



మెట్‌పల్లి అసిస్టెంట్ సెషన్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన చర్లపల్లి ఆనంద్ గౌడ్ ను టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు సోమవారం తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు సీనియర్ న్యాయవాది ఒజ్జల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి, కల్లేద గంగాధర్, భైండ్ల శ్రీకాంత్, పరశురామ్, మొగిలి రాజేందర్ తదితరులు ఉన్నారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం వీరాపూర్, ఆల్లిపూర్ గ్రామాల్లో పలువురి కుటుంబాలను మాజీ మంత్రి టీజీవన్ రెడ్డి పరామర్శించారు. వీరపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన ఏగోలపు రాములు కుటుంబ సభ్యులను జీవన్ రెడ్డి పరామర్శిం చారు. అలాగే అల్లీపూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ దుబాయ్ లో ఆక్సిడెంట్ కి గురికాగా వారి కుటుంబ సభ్యులను కలిసి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వీరి వెంట మాజీ సర్పంచ్ గంగారెడ్డి,దిండిగాల రామస్వామి,నాయకులు సోమ వెంకటేష్,మాద నారాయణ,సుందరగిరి మురళి,దుంపల నర్సారెడ్డి, సుందరగిరి రాములు, సుందరగిరిసుమన్, దిండిగాల అశోక్,దిండిగాల రాజు, రవి, రాజన్న, రాజేందర్, రాజు,రమేష్,ఇస్మాయిల్ ,భూమయ్య,రాజేందర్, గంగారాం తదితరులు ఉన్నారు.

# వైద్యాధికారుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఒప్పంద ప్రాతిపదికన బస్తీ దవాఖాన వైద్యాధికారి 02 పోస్టుల భర్తీ కొరకు యం బి బి ఎస్ అర్హత కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావలసిందిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ప్రమోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ లోని కార్యాలయం, రూమ్ నెంబర్ 226, 2వ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో ఈ నెల 15 న ఉదయం. 10.30 గం.ల నుండి 11.30 వరకు హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

## కమనీయం.... రమనీయం....

# శ్రీవేంకటేశ్వరుడి కళ్యాణం

### - స్వామివారి కల్యాణానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలములోని సుందరగిరిలో మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా ఎంతో ప్రసిద్ధిగాంచిన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో సోమవారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఆలయ అధికారులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కన్నుల పండవగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం సత్యనారాయణ చార్యులు,గోవర్ధనగిరి మనోహరాచార్యులు,శేషం మధుసూదనాచార్యులు, బన్నీ స్వామి,శేషం నరసింహ చార్యులు,శేషం శ్రీనివాసచార్యులు, శేషం సుధీర్ చార్యులు,శేషం నవీన్ చార్యులు





ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి ప్రతిమలను పూలమాలలతో అందంగా అలంకరించి కల్యాణానికి ముస్తాబు చేశారు. ఎదుర్కోలు కార్యక్రమం అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణం వేడుక శాస్త్రోక్తంగా సాగింది.రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.ఈనెల 15న శకటోత్సవం(ఆలయం చుట్టూ బండ్లు తిరుగుట),16న శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. అనంతరం భక్తులకు ఆలయ అధికారులు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కొమురవెల్లి కిషన్ సుజాత దంపతులు భక్తులకు 5వేల మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆలయ చైర్మన్ చోల్లేటి శంకరయ్య, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ,ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్, ఆలయ డైరెక్టర్లు పూల లచ్చిరెడ్డి,గందే రాజయ్య, ఎనగందుల శారద,దుబాల శ్రీనివాస్,జీల సంపత్ యాదవ్,బూర వీరేశం, ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మాజీఆలయ చైర్మన్ గందే సంపత్,భక్తులు ఉషా పరందాములు, చంద బోయిన రాజు యాదవ్,శ్రీహరి చారి,దాసరి శ్రీనివాస్,రెడ్డి మల్లేశం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీకి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

**సూర్య కరీంనగర్**

తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీకి మద్దతుగా సోమవారం సుమారు రెండు వేల మందితో భారీ సంఘీభావ ర్యాలీ కలెక్టరేట్ నుండి అమరవీరుల స్థూపం వరకు భారత్ మాతాకీ జై అనే నినాదాలతో మురళి నాయక్ అమర్ రహే అనే నినాదాలతో దద్దరిల్లుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమాయకులైన భారతీయ ప్రజలను పాకిస్తాన్ టెర్రరిస్టులు చంపివేయడం యావత్ భారత దేశ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారని వెంటనే స్పందించిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ పాకిస్తాన్ టెర్రరిస్టులు పాకిస్తాన్లో వారు పాతాళ లోకంలో ఏ తొర్రలో జొక్కున్న వదిలి పెట్టేది లేదని అన్న మాట ప్రకారం 24 గంటల్లోనే ఆపరేషన్ సింధూరం



ఏర్పాటు చేసి వారిని మట్టి కరిపించారని అన్నారు. మన భారత దేశ ఆర్మీ పవర్, సత్తాను చూపించారని భారత దేశఆర్మీ తలుచుకుంటే ప్రపంచ చిత్రపటంలో పాకిస్తాన్ చిత్రపటం లేకుండా చేయగల సత్తా దమ్ము ఉందని,మా భారతదేశంలో ఉన్న ప్రజలందరము భారత ప్రభుత్వానికి భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని అవసరమైతే ప్రత్యక్ష పోరాటంలో కూడా ముందుంటామన్నారు. కార్యక్రమం అనంతరము అమరవీర స్తూపానికి అధికారులందరూ నివాళులర్పించడం జరిగింది. ఇట్టి ర్యాలీ జిల్లా కలెక్టరేట్ నుండి అమరవీరుల స్థూపం వరకు జరిగిన భారీ సంఘీభావ ర్యాలీలో ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు, పెన్షనర్లు గెజిటెడ్ అధికారులు నాలుగో తరగతి ఉద్యోగులు డ్రైవర్లు మున్సిపల్ ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు డిఫెన్స్ విద్యార్థులు ఎన్సీసి విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావ ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా అధికారులు లక్ష్మీ కిరణ్, ప్రఫూల్ దేశాయ్, సుప్రియ, సరస్వతి, రామకృష్ణ, పవన్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్ రావు, ఏసిపి వెంకట స్వామి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, కోటేశ్వర రావు, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, రూరల్ అధ్యక్షులు వాస్తవి గౌడ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల అనిల్ కుమార్, సునీత, సుస్మితా, సబితా, లలిత, మేరి, రమేష్ గౌడ్, రాజేశ్వర రావు, కోండయ్య, శ్రీనివాస్, అనిల్, యుగంధర్, టీజీవోల సంఘం నాయకులు అరవింద రెడ్డి, రోహిత్, రామ్మోహన్, రాజ మహేందర్, విజయ్ పాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పెన్షన్ల సంఘం నాయకులు పెండ్యాల కేశవ రెడ్డి, లింగయ్య,రాజి రెడ్డి, మోసం అంజయ్య, ఆర్టీసీ నాయకులు వెంకన్న, కోటేష్, టీచర్ల సంఘం నాయకులు కరుణాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఖాజా, రామ్మోహన్ పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం వెంకటాయపల్లిలోని వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్ లతో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు గంగాధర ట్రైనీ ఎస్సై స్వాతి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నందుకు మూడు ట్రాక్టర్లను పట్టుకోని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మండలం వెంకటాయపల్లిలోని వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు గంగాధర ట్రైనీ ఎస్సై స్వాతి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నందుకు మూడు ట్రాక్టర్లను పట్టుకోని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా హరిప్రసాద్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొమురవెల్లి హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో అధ్యక్ష పదవికి పోటీపడిన ముగ్గురిలో ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్ను ఉపసంహరించుకోవడంతో కొమురవెల్లి వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మండల యాదగిరి, కోశాధికారిగా చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డిలు సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఈనెల 18న ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కార్యవర్గ సభ్యుల కోసం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## కన్నుల పండుగగా పల్లకి, ఉయ్యాల సేవలు, సహస్ర దీపారాధన

**సూర్య కరీంనగర్**





వైశాఖ పౌర్ణమి సందర్భంగా సోమవారం కరీంనగర్ నగునూర్లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో దుర్గాభవానీ అమ్మవారికి వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవ, సహస్ర దీపారాధన, ప్రత్యేక పూజలు ఆలయ పూజారులు నిర్వహించారు.ఈ పూజల్లో ఆలయ కమిటి బాధ్యులు వంగల లక్ష్మన్, వేములవాడ ద్రోణాచారితో పాటు భక్తులు పాల్గోన్నారు.

## ఆడబిడ్డలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోరా?

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మితో పాటు బంగారం ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోరా అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఆడపిల్లలకు పెళ్లి సమయంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద మాజీ సీఎం కేసీఆర్ లక్ష రూపాయలు ఇచ్చేవారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని చెప్పారని అన్నారు. అధికారంలోకి వచ్చి 17 నెలల అయినప్పటికి ఇప్పటి వరకు ఆడపిల్లలకు వీస మెత్తు బంగారం కూడా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోకపోవడం దారుణమని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలానికి చెందిన పలు కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను ప్రభుత్వానికి పంపిస్తున్నానని, వీరికైనా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



నగరంలోని 11 వ డివిజన్ గౌతమ్ నగర్లో సుడా నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నెల్లి నరేష్, స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ పనులు చేపట్టడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.పద్మనగర్ బైపాస్ రోడ్డకు సమీపంలో ఉన్న ఈ కాలనీలో వర్షాకాలం వస్తే ముంపుకు గురై బురదమయంగా,నడువలేకుండా తయారవుతుందని, ఇండ్లలోకి నీరు చేరడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని మా దృష్టికి తీసుకు వచ్చారని వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించామని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్టల లింగన్న, వడ్లకొండ సంపత్, చంద్రయ్య, అంజయ్య, మున్నక్క, విజయ, డీఈ రాజేంద్ర ప్రసాద్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

**సూర్య,చొప్పదండి**



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకం అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. లక్ష్మీ జ్ఞాన సరస్వతి లలితాదేవి లకు వేద పండితులు పూజా కార్యక్రమాలను నిర్వహించి వచ్చిన భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పల్లకి సేవలో పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి పల్లకి మోస్తూ ఆనంద పరవశంలో మునిగి తేలారు. అనంతరం చొప్పదండి పట్టణానికి చెందిన పోలీస్ రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి లత అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

# ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## - నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం వంటి వివిధ ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నూతన రేషన్ కార్డులకు సంబంధించి ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను తహసీల్దార్లు పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగాకరీంనగర్ నగరపాలక పరిధిలోని ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాగిన్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల



పనులను పూర్తి చేయాలన్నారు. మొదటి విడత చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గ్రౌండింగ్ పూర్తి చేసి బ్యాంకర్లకు పంపించాలన్నారు. లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని పేర్కొన్నారు. రుణాల మంజూరులో దివ్యాంగులకు,ఇప్పటివరకు ప్రభుత్వ పథకాలు పొందని పేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. మండలాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కొందరు యజమానులు నివాసయోగ్యానికి అనుమతి పొందిన భవనాలను వాణిజ్య దుకాణాలకు అద్దెకు ఇస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి కమర్షియల్ గా కన్వర్ట్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న మౌలిక వసతులపై దృష్టి పెట్టాలని తెలిపారు. కొత్తగా మంజూరైన భవనాలకు స్థల ఎంపికను పోతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.



### - ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణి కి మొత్తం 264 దరఖాస్తు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

# హోంగార్డ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారంనాడు హోంగార్డ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, ఎప్పటికప్పుడు వాటిని నవీకరిస్తూ ఉండాలని సిబ్బందికి సూచించారు.అనంతరం పోలీస్ కమిషనరేటు వ్యాప్తంగా పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఇతర శాఖల్లో ఉన్న హోంగార్డుల వివరాలను కూడా ఆయన తెలుసుకున్నారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల పనితీరుపై ఆరా తీశారు. వారు మరింత అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# రెడ్డి చెరువు ప్రభుత్వ భూమిని అర్హులైన దళితులకు ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కాకర్లపల్లి గ్రామస్తులు

**సూర్య మంథని**

మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన దళితులు రెడ్డి చెరువు ప్రభుత్వ భూమిని అర్హులైన దళితులకు ఇవ్వాలని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంథని రెవెన్యూ శివారులోని రెడ్డి చెరువు ఆనుకొని ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని అర్హులైన నిరుపేద దళితులకు ఇవ్వాలని గతంలో



కాకర్లపల్లి దళితులకు భూములు ఇచ్చి సీలింగ్ రికార్డుల్లో నమోదు చేశారని,ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని అనేక సంవత్సరాలుగా భూములు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని తిరుగుతున్నామని, అధికారులు కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమరు వెంటనే కలుగజేసుకొని అర్హులైన నిరుపేద దళితులకు భూములు ఇచ్చి పట్టాలు ఇప్పించడంలో తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లాకార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లేపల్లి అశోక్, శ్రావణ్ తో పాటు కాకర్లపల్లి దళితులు శంకర్, రవీందర్, సమ్మయ్య, శేఖర్, రాంచందర్, సాగర్, అశోక్, మౌనిక,లక్ష్మి, రాజమ్మ, స్వరూప, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దివ్యాంగుల పాట్లు

## - వీల్ చైర్ కోసం పాకుతూ వెళ్లాల్సిందే - వారి ఇబ్బందులను పట్టించుకోని అధికారులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల ఆడిటోరియంలో సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ధరఖాస్తులు సమర్పించడానికి వచ్చే దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కలెక్టరేట్ లో వీల్ చైర్ అందుబాటులో ఉన్నప్పటికీ అది కార్యాలయం లోపల ఉండటంతో కలెక్టరేట్ మెట్ల వరకు తమ ప్రైవేటు వాహనాల ద్వారా చేరుకుంటున్న దివ్యాంగులు మెట్లు ఎక్కి వీల్ చైర్



వరకు వెళ్లడం కష్టతరంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంగుల వెంట వచ్చే సహాయకులు వీల్ చైర్ కోసం కార్యాలయంలో కలియ తిరిగి రావడం, ఈ లోగా దివ్యాంగులు బయటే నిరీక్షించడం పరిపాటిగా మారింది. జగిత్యాల పట్టణంలోని రెండవ వార్డు కు చెందిన జక్కని శ్రీనివాస్ అనే దివ్యాంగునికి నూకపెల్లి అర్బన్ కాలనీ లో పై అంతస్థులో డబుల్ బెడ్ రూం మంజూరైంది. అయితే దివ్యాంగుడైన శ్రీనివాస్ కు గ్రౌండ్ ఫ్లోర్ లో డబుల్ బెడ్ రూం మంజూరు చేయాలని కలెక్టర్ కు ధరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్ కు చేరుకున్నాడు. అక్కడ వీల్ చైర్ లేకపోవడంతో అతని సహాయకులు వీల్ చైర్ జాడ కోసం కార్యాలయం లోపలికి వెళ్లగా వారు వచ్చే వరకు శ్రీనివాస్ బయట వేచి చూశాడు. కాగా దివ్యాంగులకు అందుబాటులో ప్రతి సోమవారం వీల్ చైర్ కార్యాలయం వెలుపల మెట్ల వద్ద వుంచినట్టయితే దివ్యాంగులకు



ఇబ్బందులు ఉండవని పలువురు అంటున్నారు.

### ప్రజావాణికి 30 ధరఖాస్తులు

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 30 ధరఖాస్తులు వచ్చినట్టు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్,జివాకర్ రేడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల:**

జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# రహదారి వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల:**

జగిత్యాల పట్టణ మంచినీళ్ళ బావి నుండి గాంధీనగర్ చల్గల్ వరకు 18 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు కాగా జరుగుతున్న నిర్మాణ పనులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ పరిశీలించారు. గాంధీనగర్ వద్ద పాత వంతెనను పూర్తిగా తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా నూతన డైవర్షన్ రోడ్డు ఏర్పాటు గురించి నేషనల్ హై వే అధికారులతో ,స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి వంతెనను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడువల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, పంబాల రాము కుమార్, నేషనల్ హై వే ఈ ఈ మల్లారెడ్డి, %ఎవ% గులాబ్ సింగ్, %ఖవ% సలావుద్దీన్,నాయకులు జావేద్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇస్తుంది భరోసా మా ప్రభుత్వ పాఠశాల

## - స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అర్జున్

**సూర్య - కథలాపూర్**

విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇస్తుంది భరోసా మా ప్రభుత్వ పాఠశాల అని కథలాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మారంపల్లి అర్జున్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. సోమ వారం మండలంలోని చింతకుంట గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమంలో పాల్గొని పిల్లల తల్లి దండ్రులతో మాట్లాడతూ ప్రభుత్వ పాఠశాల నాణ్యమైన విద్య ను అందిస్తున్నామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించాలని కోరారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తు,




ఉచిత దుస్తులు, పుస్తకాలు,మధ్యాహ్న భోజన సౌకర్యం వంటి సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ బడి బాట కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ సర్పంచు బైర హేమలత - మల్లేశం, ఉన్నత,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎక్కలదేవి రవి,అరిసెల్ల సుధాకర్, మామిడి పెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆల్లె పరమేశ్వర్, నల్ల రాజయ్య,జగన్ నాయక్, శేఖర్, సతీష్, బాల కిషన్, వెంకటేశ్వర బాబు,అరుణ, నాగ జ్యోతి, చిరంజీవి, విజయ్, విశ్వనాథం,వెంకటేశం, రమాదేవి, అశోక్, వేణుగోపాల్, రమేశ్,మాధుర్య,రాజశేఖర్, విశ్వేశ్వర్, శ్రీనివాస స్వామి, లోక నర్స రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# నర్సులు అందించే వైద్య సేవలు అమోఘం

**సూర్య,రాయికల్**



నిస్వార్ధంగా రోగులకు నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివని రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెమొంటో,సాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సుల ఆప్యాయత రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందన్నారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని,ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి,సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ,అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు,చిరునవ్వుతో,మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సులో సేవ గుణం కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి,లయన్స్ సభ్యులు వాసం ప్రసాద్,ఆడెపు రాంప్రసాద్,బొమ్మకంటి నవీన్,సాంబారు శ్రీనివాస్,డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ అనిల్,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, స్టాఫ్ నర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిభిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ నర్సింగ్ అధికారులు, టిఎన్ఓఏ ప్రతినిధులు జిల్లా ప్రభుత్వ దావాఖానాలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఇందులో 30 మంది జిల్లాలోని నర్సింగ్ అధికారులు రక్తదానం చేశారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సెస్ విభాగంలో చేసిన సేవలను గుర్తించుకొని కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సుగా చేసిన సేవలకు గుర్తింపుగా తన పుట్టిన రోజున ప్రపంచ నర్సెస్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలంగాణ నర్సెస్ అధికారుల సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవి కిరణ్, జిల్లా జనరల్ సెక్రెటరీ సుజన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ దామోదర్, జాయింట్ సెక్రెటరీ రాజేందర్, రాష్ట్ర, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ శేఖర్, అడ్వైజర్ వెంకట్ సుబ్బయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో రోగులను అమ్మలా,సోదరిలా ఆదుకుంటూ ఆరోగ్య వారథులుగా నర్సులు సేవలందిస్తున్నారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్రం ప్రధాన ఆసుపత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్, ఆర్ఎంపి.,పిఎంపి. అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరెండేంట్ డాక్టర్ సుమన్,చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ పి.కళావతి ,డిప్యూటీ నర్సింగ్ ఆఫీసర్ ఏ.విజయమ్మ,చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ లు కే.కమల,బి.అనిత, సుభాషిణి లను,ఇన్ఫెక్షన్ కంట్రోల్ ప్రోగ్రాం మేల్ నర్సులు దరున్ సింగ్ ,శివ కుమార్ లను ఉత్తమ సేవా పురస్కారాలను సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, సామాజిక సేవకుడు జి.రాజా గోపాల్ చారి లు అందజేసి,పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది వేతనాలు కొత్త పీ ఆర్.సి.లో 50 శాతం ఫిట్మెంట్ తో స్థిరీకరణ చేయాలని, నర్సింగ్ ఆఫీసర్లకు పదోన్నతులు కల్పించాలని, రిస్క్,తదితర భత్యాలు పెంచాలని పీ ఆర్.సి.చైర్మన్ ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, డాక్టర్లు, నర్సింగ్ అధికారులు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యాప్స్ విలువ గోదాములను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

**సూర్య- కోరుట్ల రూరల్**



మండలంలోని సర్పరాజు పల్లి, మాదాపూర్, పైడిమడుగు, జోగిన్ పల్లి, గ్రామల్లో ప్యాక్స్ వారి ధాన్యం నిలువ గోదాము లను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు చేరవేయాలని ఎమ్మెల్యే అన్నారు, కేంద్రాలలో మరియు డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ కార్యదర్శులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు. పాల్గొన్నారు.

# కలవచర్ల గ్రామంలో రథోత్సవ ఊరేగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని పురాతన ఆలయం శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యులు వారి ఆధ్వర్యంలో రథోత్సవ వేడుకలు ప్రారంభించడం జరిగింది. తర్వాత రథమును ఊరేగింపుగా కలవచర్ల వాడవాడలో తిరుగుతూ మహిళా మణులు మంగళహారతులు స్వాగతం పలుకుతూ , భక్తిశ్రద్ధలతో చేసిన ఈ కార్యక్రమం కనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రథంపై దేవుడిని ఊరేగిస్తూ ఊరేగింపులో విగ్రహాలను రథంపై ఎక్కించి ప్రజలు గొప్ప ఉత్సాహంతో పండుగ జరుపుకుంటారన్నారు. దేవుడిని రథంపై ఊరేగింపు చూడటం ద్వారా ప్రజలకు భక్తి, సంతోషం కలుగుతాయని నమ్ముతారని, సంతాన వేణుగోపాల స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు కొట్టే సందీప్, కొలిపాక లక్ష్మీ సత్తయ్య, రాపెల్లి శంకరయ్య ,పింగిలి సుధాకర్, కాట తిరుపతి ,నిర్ల శ్రీనివాస్, పదాల ప్రసాద్,గ్రామ ప్రజలు మరియు హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల అధ్యక్షునిగా ఆకుల శశికుమార్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



8వ కాలనీ మండల అధ్యక్షునిగా ఆకుల శశికుమార్ ని నియమించడం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి స్థానిక పెద్దపల్లి బీజేపీ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గతంలో అనేక విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్న ఆకుల శశి కుమార్ ఏబీవీపీ కళాశాల అధ్యక్షునిగా,8వ కాలనీ ఏబీవీపీ కార్యదర్శి గా,మంథని నియోజకవర్గ కన్వీనర్ గా,ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా,bjymజిల్లా ఉపద్యక్షుని గా,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేయడం జరిగిందన్నారు. తన నియామకానికి సహకరించిన EX MLA గుజ్జుల రామకృష్ణారెడ్డి EX MLA కాశిపేట లింగయ్య జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ,జిల్లా ఇంచార్జి ఎర్రబెల్లి రఘునాథ్ , SC మోర్చా జాతీయ కార్యదర్శి,ఎస్.కుమార్ ,రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యా రాణి ,బీజేపీ రాష్ట్ర నాయకులు మెరుగు హన్మంత్ గౌడ్ ,బల్మూరి వనిత ,బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు కోమల్ల మహేష్ కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది.

# ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన ఎడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్

## -శ్రీనన్న పదోన్నతి పట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కామ్సాని శ్రీనివాస్ సోమవారం ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. 1990లో కానిస్టేబుల్ గా ఎల్ఎండి పోలీస్ స్టేషన్ లో ఉద్యోగంలో చేరి 2016లో గంభీరావుపేటలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. సోమవారం ఏఎస్ఐగా పదోన్నతిని శ్రీనివాస్ కు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జూ తో స్టార్ ను అందుకున్నాడు . ఏఎస్ఐ గా పదోన్నతి పొందడంతో ఎస్సై వెంకటేష్ తో పాటు అరే దీనికి తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. స్టేషన్ పరిధిలో ఆయా గ్రామాల్లోని నాయకులతో, ప్రజలతో ఉద్యోగ నిర్వహణలో కలిమిడిగా మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న శ్రీనన్న హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సైగా పదోన్నతి పొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పారామెడికల్ సిబ్బంది సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పని చేసే పారామెడికల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు కి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్(బిఎంఎస్) ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి వినతిపత్రం అందజేశారు. తేదీ: 28.03.2025 సీనియర్ వార్డ్ అసిస్టెంట్ ల ఎఫ్-గ్రేడ్ ఎగ్జామ్ జరిగిందని, అయిన ఇప్పటివరకు వారికి ఎఫ్-గ్రేడ్ కల్పించలేదని, వారికి వెంటనే ఎఫ్- గ్రేడ్ కల్పించాలని, పారామెడికల్ స్టాఫ్ అందరికీ ప్లే డే ఎన్-1 నుండి వారికి మినహాయింపు కల్పించాలని, నూతనంగా వచ్చిన వార్డ్ అసిస్టెంట్ కు సంవత్సరం నుండి యూనిఫాం ఇవ్వలేదని, వారికి యూనిఫాం ఇవ్వాలని, అన్ని డిస్పెన్సరీ లో పిఎంఈ లో క్లరికల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఏరియా హాస్పిటల్ లో, డిస్పెన్సరీ లో పనిచేస్తున్న మహిళ, పురుషుల జనరల్ అసిస్టెంట్లకు యూనిఫామ్ ఇప్పించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అంద చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఆర్జీ-1, 2,3 ఉపాధ్యక్షులు మహేష్, కుమారస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎటువంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలి

### -కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ సామాజిక సేవకులు, అను మల్ల చంద్రమౌళి

**సూర్య కొత్తపల్లి.**



రాజీవ్ యువ భరోసా పథకంలో ఎటువంటి షరతు లు లేకుండా ఎస్సీ ,ఎస్టీ, బీసీ యువతకు రుణాలు మంజురు చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ,సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో కోరారు. సిబిల్ స్కోర్ నిబంధనను తీసి వేయాలని పేర్కొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - రుద్రవరం గ్రామం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**సూర్య,వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 50 మంది బీజేపీ,బిఆర్ఎస్, బీఎస్పీ నేతలు చేరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగ తిస్తున్నాం అని అన్నారు. పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులే అని, వారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాల న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు పోతుందని, ముఖ్యమంత్రి ఆర్థికంగా చితికిపోయి న రాష్ట్రాన్ని అన్ని రకాలుగా సరిదిద్దుతూ రాష్ట్రా న్ని గాడిలో పెడుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపి ణీ చేస్తున్నాం అని, ప్రభుత్వంలో మహిళా తల్లుల కు ఉచిత బస్సు ప్రయాణం, 500 సిలిండర్, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, రైతు రుణమా ఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తూ ముందుకు పోతున్నాం అన్నారు. ముంపు గ్రామా ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం అని, పరిధిలో 4696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.వేములవాడ నియోజక వర్గంలో సాగునీటి ప్రాజెక్టుల పనితీరు శరవేయం గా కొనసాగుతుందని, మొన్నటి రోజున మల్క పేట రిజర్వాయర్ కుడి కాలువ నుండి నీటిని దిగువ విడుదల చేసుకున్నాం అన్నారు. ఎడమ కాలువ పూర్తి చేసుకుని నిమ్మ పెల్లి వరకు నీళ్లు ఇచ్చే ప్రక్రియ చేపడతాం అని, తద్వారా నియోజ కవర్గంలో పాటు ఎగువన భూగర్భ జలాలు ఇంకిపోకుండా తాగునీటికి సాగునీటికి ఇలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వంలో చేసుకుంటూ ముందుకు పోతున్నామని, అభివృద్ధిలో ఆటంకాలు సృష్టించా లనుకునే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఆలోచనలకు, సూచనలకు అనుగుణం గా ముందుకు పోవడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. రాజకీయాలకు,పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం అని, గత ప్రభుత్వం ధనిక రాష్ట్రం అని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, వారి పాలన తీరు పైన పటరం లోన లోటరం అన్నా చెందగా ఉండేద న్నారు. గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చేయలేదని, రాజన్న ఆలయ అభివృద్ధిలో ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ముందుకు పోతున్నాం అన్నారు. రాజన్న భక్తులకు శీఘ్రంగా దర్శనం కలిగేలా ఆలయాన్ని విస్తీర్ణం చేస్తున్నాం అని, రోడ్డు వెడల్పుకు సంబంధించి 47 కోట్ల పరిహారం ఇప్పటికే మంజూరి అయ్యి కలెక్టర్ ఖాతాలో జమ అయ్యిందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న రాజన్న భక్తులను దృష్టిలో పెట్టుకొని ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని, శృంగేరి పీఠం వారి అనుమతులు తీసుకొని ఆలయ అభివృద్ధి చేపడుతున్నాం అన్నారు. ప్రభుత్వం తరపున ప్రతి అంశాన్ని బయట ప్రపంచానికి తెలిసేలా చేస్తు న్నాం అని, విస్తరణ పనులు జరిగే సందర్భాల్లో భక్తులకు జరిగే దర్శనాలు భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. దేవాలయానికి సంబంధించి పూజా కార్యక్రమాలు ఉదయం నుండి రాత్రి వరకు యధావిధిగా జరుగుతాయ ని, మీ సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతున్నాం అన్నారు. ప్రజలు,ప్రముఖులు, అను వంశిక అర్చకులు, వివిధ రాజకీయ పార్టీల వారు చెప్పిన సూచనలు సలహాలు తీసుకున్నాం అని, రాజన్న భక్తుల మనోభావాలకు అనుగుణం గా ఆలయ అభివృద్ధి చెందుతుందని, రాజకీ యాలకు తావు లేకుండా ముందుకు పోతున్నాం అని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి విస్త రణ విషయంలో మీరు చెప్పే సూచనలు సల హాలను ప్రభుత్వం తప్పకుండా వింటుందని, అందరి అభిప్రాయా లను పరిగణలోకి తీసుకోవ డం జరుగుతుందని స్పష్టం చేశారు.

# దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

## - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు



**సూర్య- కోరుట్ల**

జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు సుతారి రాములు కార్మిక వర్గ శ్రేణుల్ని కోరారు. సోమవారం కోరుట్ల పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారం లోకి రెండుసార్లు వచ్చిన తర్వాత స్వాతంత్రంకు ముందు సాధించుకున్న 44 చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కోడలుగా విభజించి వారికి అనుకూలంగా వివరిస్తున్నారు ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాల జీవోను మార్చి పెంపుదల చేసే విధానం అమలు చేయకుండా ఎనిమిది గంటలకు బదులు 12 గంటల విధానాన్ని ముందుకు తీసుకు వస్తుంద న్నారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమా న పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈపీఎఫ్ పథకం కింద రిటైర్మెంట్ అయిన కార్మికులకు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత 12 సార్లు జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సమ్మెలు నిర్వహించడం జరిగిందని అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శిం చారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కేంద్రంలో ఉన్నటువంటి జాతీయ యూనియన్లు ఐఎన్టియుసి, ఏఐటీ యూసీ, సిఐటియు హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు బిఆర్టియు, ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంఘాల ఫెడరేషన్లు అసోసియే షన్లు ఇచ్చిన పిలుపును దేశవ్యాప్తంగా కార్మిక వర్గం విజయవంతం చేయాలని కోరారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులతో పాటు ఆశ, అంగన్వాడి,మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అమాలి కార్మికులు,కోరుట్ల మెట్టుపల్లి డివిజన్లతో పాటు జిల్లా కేంద్రంలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదుపరి సమ్మె నోటీస్ మున్సిపల్ కమిషనర్కి అందజేశారు.

### ఆర్మీ జవానులకు మద్దతుగా

# ఆంజనేయ స్వాముల ర్యాలీ, పాలాభిషేకం

**సూర్య, హుజురాబాద్**



దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఆర్మీ జవాను లకు సంఘీభావంగా సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఆంజనేయ స్వాములు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మృతి చెందిన జవాన్ నాయక్‌కు పాలాభిషేకం జరిపారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఆంజనేయ స్వామి మాల ధారులు భక్తులు మూడు రంగుల జెండాను చేతబట్టి ఆర్మీ జవాన్లకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. దేశ రక్షణ అంబేద్కర్ చౌరస్తా వద్ద జవాన్లకు మద్దతుగా నినాదాలు చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలిన నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ మాలధారణ భక్తులు రమేష్, బండి రాజశేఖర్, రామకృష్ణ, నందు, సత్యం, సంపత్, టి. హరి ప్రసాద్, వీరన్న, రాజేశ్వర్, వెంకటేష్, సంజీవరెడ్డి, రాజు, అజయ్, సచిన్,రవి పాల్గొన్నారు.

# రాజన్న సేవలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్

**సూర్య, వేములవాడ**



వేములవాడ రాజన్నను శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్ సోమవారం దర్శిం చుకున్నారు. వారికి రాజన్న ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగ తం పలికారు.శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్ కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణ మడపంలో అర్చకుకు వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు.ఆలయ ఈఓ కె వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# ట్రాక్టర్ ఢీ కొని జూలపల్లి నివాసి మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామంలోని కిష్టంపల్లిలోని సాయి బ్రిక్స్ సిమెంట్ ఇటుకల కంపెనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జూలపల్లి నివాసి పెరటి రాజిరెడ్డి(71) మృతి చెందారు. ఆదివారం రాత్రి పెరటి రాజిరెడ్డి అతని మిత్రుడు గుండ బాపుతో కలిసి రాఘవపూర్‌కు వెళ్ళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ వెనుక ఉన్న ఇనుప పళ్ళు జంబూ రాజిరెడ్డికి బలంగా తాకడంతో ఆయన అక్కడ పడిపోగా కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ట్రాక్టర్ డ్రైవర్ కొలిపాక శ్యామ్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కొట్టే ప్రసాద్ తెలిపారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

## - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత శ్రీనివాస్

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును లబ్ది దారులు అయినటువంటి అన్నారం స్రవంతికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు సిఎం నిధి అండగా నిలిచిందన్నారు. ఈ కార్య క్రమంలో ఏఎంసి డైరెక్టర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్, మండల సీనియర్స్ నాయకులు జోగుల కాంతయ్య,నాయకులు కుమార్ ఉన్నారు.


# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామనికి చెందిన సిరికొండ తిరుపతి రావు(59) అనే వ్యక్తి ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకోగా సోమవారం చికిత్స పొందుతూ మరణించాడు.మృతుని కొడుకు 2 నెలల క్రితం ఆన్లైన్ గేమ్ వల్ల మోసపోయి ఆత్మహత్య చేస్కోని మర ణించడంతో తన కొడుకు చనిపోయాడు అనే మదన వేదనతో తేది 11-05-2025 రోజు తన వ్యవసాయ బావి దగ్గరకి వెళ్లి పురుగుల మందు తాగి కొద్ది సమయం తర్వాత కుటుంబ సభ్యులకి ఫోన్ చేసి తెలుపగా వారు వచ్చి అతన్ని కరీంనగర్‌లో ప్రైవేటు ఆసుపత్రికి అటునుండి హైదరా బాద్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స పొందుతూ ఉన్నాడు. ఈ క్రమంలో 12-05-2025 చనిపోయినట్టు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది అని ఎల్ఎండి కాలనీ పోలీసులు తెలిపారు.

# డంప్ మెన్ & ట్రిప్ మెన్ పోస్టులకు రాత పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీలోని సెక్టార్-3 సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల లో 11 ఇంటర్నల్ డంప్ మెన్ & ట్రిప్ మెన్ పోస్టు లకు వ్రాత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఓటు జిఎం ఏ.రాముడు ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్న పత్రాలను ఓపెన్ చేసి ప్రారం భించారు. ఈ రాత పరీక్షలకు 108 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని 102 మంది పరీక్షలకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్, మరియు పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్. సుందర్ రావు పాల్గొన్నారు.

# నర్సింగ్ ఒక వృత్తి కాదు అది సేవా మానవత్వానికి నిలువెత్తు రూపం

### - ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సూపర్డెంట్ రవీంద్ర మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా నర్సులకు ఘనంగా సన్మానించి, నర్సింగ్ ఒక వృత్తి కాదు, అది సేవా మానవత్వానికి నిలువెత్తు రూపం అని డాక్టర్ సూపర్డెంట్ రవీంద్ర మోహన్ సోమవారం అన్నారు. ప్రతి సంవత్సరం మే 12న జరుపుకునే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా, ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవా తత్త్వాలను స్మరించుకుంటూ, ఎల్లారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వా సుపత్రి డాక్టర్ సూపర్డెంట్ రవీంద్ర మోహన్ మాట్లాడుతూ నర్సింగ్ ఒక వృత్తి కాదు ,అది సేవా మానవత్వానికి నిలువెత్తు రూపం. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రేరణతో నర్సులు ప్రపంచ ఆరోగ్య



పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు" అని అన్నారు. కోవిడ్ వంటి సంక్షోభకాలంలో రోగులకు అహర్నిశలు సేవలందించిన ఆసుపత్రి నర్సులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సులకు శాలువాలు, కప్పి, ప్రశాంస పత్రాలు అందించారు. అనంతరం కోవ్వొత్తులు వెలిగించి ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను స్మరించుకున్నారు. నర్సుల సేవలను గౌరవిస్తూ ప్రత్యేకంగా కేక్ కట్ చేసి వారందరితో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. "ఈ సందర్భంగా, "ఆరోగ్య రక్షణలో ముందుండే నర్సుల సేవలకు ప్రభుత్వం తరపున మరింత గుర్తింపు, ప్రోత్సాం హం అందించేలా చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు నర్సులు తమ అనుభవా లను పంచుకున్నారు. రోగుల పట్ల తన బాధ్యతలను వివరించారు. ప్రజలు నర్సుల సేవను





గౌరవించాలి, ఆదరించాలి అనే సందేశంతో ఈ కార్యక్రమం ను ముగించారు . ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్, ఎండి ఫ్యూమిగేషన్ వెంకట భద్రయ్య, స్టాఫ్ నర్స్ రేణుకా దేవి, హెడ్ నర్స్ విద్యు లత, ఐ సి టి సి కౌన్సిలర్ గోపాల్, ఆరోగ్య మిత్ర సాయిబాబా, ఎక్స్రే రే, ఇఫ్తాకర్. తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వెల్లుట్ల గ్రామ మాజీ సర్పంచ్ గంట సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేం దర్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్ తేజ, వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజ్జన మహేందర్, ఉపాధ్యక్షులు మక్కల మహేష్, ముజీబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, నాగం శంకరయ్య, నీల రవి ఆసుపత్రి నర్సులు, బద్రుద్దీన్, వెంకట్, సాయిలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**




తెలంగాణ ఈప్ సెట్ 2025 ఫలితాలలో నవ్య బాలికల జూనియర్ కళాశాల జగిత్యాల విద్యార్థినుల రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. %ఱ+ -జూౌాజజు% ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ 2025 ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు .అగ్రికల్చర్ విభాగంలో సరిగల్ల శ్రీయ, రాష్ట్ర స్థాయి లో 631ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగం లో అటుకాపురం శాలిని 7140 ,శ్రీమంతుల లాస్య 10287.గడిపెల్లి హాసిని 18161,జక్కుల హర్షిత 10520 ర్యాంకులు సాధించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థి నులు ర్యాంకులు సాధించడం లో విద్యార్థినులను ప్రోత్సహించిన కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ లను %మీూూ% డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్,మహేష్, పాల్గొన్నారు.

## .ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహొత్సవం

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,చల్మెడ, ఎనుగు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దుంపేట లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహొ త్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి స్వామీ వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి లను ఆలయ కమిటీ నిర్వాహకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఆనంతరం వారు మాట్లాడుతూ స్వామీ వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తగితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య రంగంలో నర్సుల సేవలు చాలా గొప్పవి

### - చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆరోగ్య రంగంలో నర్సుల సేవలు చాలా గొప్పవి అని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ నర్స్ డే పురస్కరించుకుని చీఫ్ మెడికల్ అధికారి కార్పొరేట్ డా. కిరణ్ రాజ్ కుమార్ సెక్టర్-3 డిస్పెన్సరీ ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడ పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్ కు అంతర్జాతీయ నర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రోగుల సపర్యలలో నర్స్ ల పాత్ర ఎంతో గొప్పదని, వారు కోలుకునే వరకు మందులు అందించడం, అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ప్రతి సంవత్సరం మే-12వ తేదీన నిర్వహించబడుతుందని, ఈ దినోత్సవం నర్సుల సేవలను గుర్తించి, వారికి చెప్పగలిగిన కృతజ్ఞతల రూపంగా, ఆరోగ్య రంగంలో నర్సులు చూపే అంకితభావం, సేవా నిబద్ధత, ప్రేమతత్వాన్ని స్మరించేందుకు ఈ రోజు ఎంతో ప్రాధాన్యమవు తుందని చీఫ్ మెడికల్ అధికారి కార్పొరేట్ డా. కిరణ్ రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారిని సెక్టర్-3 డిస్పెన్సరీ వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్-3 డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి...

**సూర్య రామడుగు**

రామడుగు మండలం దేశరాజు పల్లి రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిని త్రివేదిక తెలిపారు. ఈ సమావేశంలో రైతుల పండించే పలు రకాల పంటలు తదితర విషయాలపై తమ అభిప్రాయాలను శాస్త్రవేత్తలతో పంచుకొని తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. రైతులందరూ ఈ సమావేశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఏవో త్రివేదిక సూచించారు..

## విద్యుత్ సరఫరాలో అంతరాయం...

### - ఏఈ రమేష్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని మద్దిమల్ల బంజరు మద్దిమల్ల తండా బాబాయి చెరువు తండా 11 కెవి పరిధిలో మంగళవారం రేపు కరెంటు ఉండదని ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పరమత్తులో కారణంగా ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## సనుగులలో పోలీస్ మీ కోసం

**సూర్య చందుర్తి.**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో సోమవారం రాత్రి పోలీసు మీ కోసం అవగాహన సదస్సును చందుర్తి పోలీస్ శాఖ నిర్వహించింది. రాజన్న సిరిసిల్ల ఎస్పీ ఆదేశానుసారం చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు సనుగుల గ్రామంలో ఏర్పాటు చేసినట్లు చందుర్తి ఎస్సై బి అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ జీ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు ప్రభుత్వం చే ఆమోదింపబడిన ఫెర్టిలైజర్ దుకాణలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ ఏజెంట్లు వద్ద నకిలీ విత్తనాలు కొని ఎవరు మోసపోవద్దని సూచించారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్ జరిగినట్లయితే వెంటనే 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదుచేయాలనిసూచించారు. డయల్ 100 పై అవగాహన కలిగి, అత్యవసర పరిస్థితులలో ఉపయోగించుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు.వేసవికాలం అయినందున గ్రామాలలోదొంగతనాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే అట్టి సమాచారాన్ని పోలీస్ స్టేషన్ కి అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటివద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా ప్రజలు తమ బంధువుల ఇంటికి వెళుతుంటే విలువైన బంగారు ఆభరణాలు గాని నగదు గాని ఇంటిలో పెట్టవద్దు అని , ప్రజలు తమ బంధువుల ఇంటికి వెళ్లే ముందు సమాచారంను పోలీస్ స్టేషన్లో ఇచ్చి వెళ్లాలని సూచించారు.యువత అత్యధికంగా మాదకద్రవ్యాలకు (గంజాయి) అలవాటు పడి, వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, కాబట్టి తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామ ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎం కి పరిపాలించడం కష్టమైతే రాజీనామా చేయాలి

### - జేడీఎస్

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై గోప్యత పాటించకుండా మీడియా ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అంతర్గత ఆర్థిక వ్యవస్థను బహిరంగంగా వ్యాఖ్యానించడం రాజ్యాంగ విరుద్ధమేనని, సిఎం కి పరిపాలించడం కష్టమైతే రాజీనామా చేయాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాటా డుతూ రాష్ట్రం దివాలా తీసిందని నన్ను చంపుకుంటారా.....? కోసుకు ంటారా...? అని ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడడం ఓట్లు వేసిన ప్రజ లను అవమానించడమేనని అన్నారు. ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చకుండా ఇలాంటి మాటలను మాట్లాడడం హాస్యాస్పదమని అన్నా రు. ప్రజలను పరిపాలించడం ముఖ్యమంత్రికి ఇబ్బందిగా ఉంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, సమర్థవంతమైన నాయకునికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి పదవిని అప్పగించి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ భూముల పట్టాలు నిలిపివేయాలని కలెక్టర్ కు వినతి....

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలంలో పలు గ్రామాల్లో గత 20 సంవత్సరాల క్రితం నిరుపేదలకు ఇచ్చిన అసైన్మెట్, ప్రభుత్వ భూములకు చేస్తున్న పట్టాలు నిలిపివేయాలని ఎం ఆర్ పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్ సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. పెద్దపల్లి మండలం లో ఏండ్ల తరబడి వెనుకబాటుతనానికి గురై సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్ సి మాదిగ కులస్తులైన నిరుపేదలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తే, ఆ భూములను అతి తక్కువ ధరలకు కాజేస్తున్నారని, పెదలకు ఇచ్చిన భూములను భూస్వాముల పేరుమీద ఉన్న అక్రమ పట్టాలు రద్దు చేయాలని శ్రీనివాస్ కోరారు. భూ బదిలీ నియంత్రణ చట్టం 1959 ప్రకారం, వారసత్వ సెక్షన్ 42 ప్రకారం వేరే వారికి అమ్మడానికి, కొనడానికి వీలు లేనప్పటికీ అధికారులు ఈ పట్టాలు చేస్తున్నారని అన్నారు. చట్టాలను అతిక్రమించి భూములు కాజేసిన వారి వివరాలు గ్రామాల వారిగా సేకరించి అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ లకు ఉపయోగించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీ ఎస్ కార్మిక విభాగం నాయకులు కల్వల మల్లేష్, ఎం ఆర్ పీ ఎస్ సినియర్ నాయకులు నేరువట్ల రామస్వామి, మండల్ ఇంచార్జి అంబాల నరేష్. పట్టణ అధ్యక్షులు. పెర్క సాగర్ పాల్గొన్నారు.

## దహన సంస్కారాణలకు ఆర్థిక సహాయం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన పంచాయతీ సిబ్బంది (మల్టీ పర్పస్ వర్కర్)ఎర్రం మురళి అనారోగ్య కారణం చేత మరణించగా నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ నుండి 10.000 రూపాయలు నగదును మురళి దహన సంస్కరణాల ఖర్చులకు గాను ఎంపీడీవో బండి ప్రదీప్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# మహిళా ఉద్యోగులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## -ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళా ఉద్యోగులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. నిమ్ నందు ఆర్జీ రీజియన్ లోని ఆర్జీ- 1,2,3, ఏఎల్పీ, భూపాలపల్లి ఏరియాలకు చెందిన ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల సభ్యుల కోసం లైంగిక వేధింపుల చట్టాల పట్ల ఒక రోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎక్సటర్నల్ ఫాకల్టీ వి.పార్వతీశం అడ్వకేట్ &పార్ట్నర్, హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల సభ్యులకు ఒక్కరోజు అవగాహన వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఇందులో మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టాలపైనే వివరణ కమిటీ యొక్క విధులు, బాధ్యతలు, విచారణ, విధానాలు మొదలైన విషయాల పై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో సింగరేణి కంపెనీలోని పని ప్రదేశాలలో పాటించవలసిన జాగ్రత్తలు ఫిర్యాదులు, ఫిర్యాదుల స్వీకరణ, సెటిల్మెంట్ వివరణ, విచారణ సంబంధిత అధికారుల విధులు, అధికార పరిధి విధివిధానాలు వివరించడం జరిగింది. ఇందులో పాల్గొన్న వారి సందేహాలకు ప్రశ్నలు సమాధానాలు సెషన్ కూడా ఉత్సాహంగా పాల్గొని తమ తమ విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించడానికి చట్టపరమైన తగిన పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. ఆర్జీ- 2 ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల పట్ల అవగాహన కలిగి ఉన్నారని, ఈ కార్యక్రమం ద్వారా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం ద్వారా ఇంకా ఎక్కువ సమర్థవంతంగా పనిచేయడానికి వీలవుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, నిమ్ ఇంచార్జ్ ఎస్డీఎం హుస్సైనీ, డీజీఎం సింటార్స్ విజయ్ కుమార్, ఆర్జీ రీజియన్ లోని ఆర్జీ- 1,2,3, ఏఎల్పీ, భూపాలపల్లి ఏరియాలకు చెందిన ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ పురస్కారం

## -షిల్లాంగ్ లో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



బహుముఖ విస్తరణ ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ (ఐఐఐఈ) వారు ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ తరఫున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యులు భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభాని, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ సంస్థ సీఎండీకి అందజేశారు. సింగరేణి సీఎండీగా నేనావత్ బలరాం నాయక్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణి ని ముందుకు తీసుకెళ్తుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ...సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రతి ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశం లో కోలిండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎంసీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఆరోగ్య రక్షణలో నర్సులు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయం

## -ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆరోగ్య రక్షణలో నర్సులు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. మే-12వ తేదీన అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని రామగుండం-3 ఏరియా డిస్పెన్సరీ ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సుల దినోత్సవ వేడుకలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం గా జరుపుకుంటారని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ రోజున గుర్తుచేసుకుంటూ ఉత్తమ సేవలు అందించిన నర్సులను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. వేడుకల్లో భాగంగా డిస్పెన్సరీ లో ఉత్తమ సేవలు అందిస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సు కె.జ్యోతిరెడ్డి ని సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్పెన్సరీ విభాగాధిపతి డా.వి.కళ్యాణ చక్రవర్తి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డా.రామకృష్ణ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం వైష్ణవి అనే చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుంది. వారిది పేద కుటుంబం కావడంతో వైష్ణవి తల్లి రమ్య సుధా...వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ ను కోరారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ, 1, 34, 400 ల డబ్బులు జమ చేశారు. ఎస్.ఐ కొట్టె ప్రసాద్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బాధితురాలు తల్లికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఐ కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ... హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే చాలా కుటుంబాలకు అండగా నిలిచినట్లు ఇక పై ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ , జబ్బర్ ఖాన్,ఇనగంటి రోహిత్ రావు, మెడగోని విజయ్ గౌడ్, గుర్రం లక్మిమల్లు, మల్యాల విజయ్ గౌడ్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్ ,సయ్యద్ జాకీర్,ఎండి. అఫ్సర్, చెన్నూరి అభిలాష్, పొన్నం రమేష్, కోలేటి మహేష్, నల్లెల్లి ఈశ్వర్, దయ్యాల రమేష్, సంద వంశీ, ఎండి.అఫ్రోజ్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కలవచర్ల గ్రామంలో రథోత్సవ ఊరేగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ 03 :**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని పురాతన ఆలయం శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యులు వారి ఆధ్వర్యంలో రథోత్సవ వేడుకలు ప్రారంభించడం జరిగింది. తర్వాత రథమును ఊరేగింపుగా కలవచర్ల వాడవాడలో తిరుగుతూ మహిళా మణులు మంగళహారతులు స్వాగతం పలుకుతూ , భక్తిశ్రద్ధలతో చేసిన ఈ కార్యక్రమం కనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రథంపై దేవుడిని ఊరేగిస్తూ ఊరేగింపులో విగ్రహాలను రథంపై ఎక్కించి ప్రజలు గొప్ప ఉత్సాహంతో పండుగ జరుపుకుంటారన్నారు. దేవుడిని రథంపై ఊరేగింపు చూడటం ద్వారా ప్రజలకు భక్తి, సంతోషం కలుగుతాయని నమ్ముతారని, సంతాన వేణుగోపాల స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు కొట్టే సందీప్, కొలిపాక లక్ష్మీ సత్తయ్య, రాపెల్లి శంకరయ్య ,పింగిలి సుధాకర్, కాట తిరుపతి ,నిర్ల శ్రీనివాస్, పడాల ప్రసాద్,గ్రామ ప్రజలు మరియు హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.

# రామగుండంకు రూ.3 కోట్ల నిధులు మంజూరు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు రూ. 3కోట్ల ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినట్లు స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజ్ ఠాకూర్ కలిసి రామగుండం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రూ. 3 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలోని రాజీవ్ రహదారిపై, సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జిజిహెచ్) ను కలుపుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మెడికల్ కళాశాల ఎదుట అందమైన ముఖద్వారాన్ని, ఇతర అభివృద్ధి పనులు దాదాపుగా రూ. 3 కోట్లు అంచనా వేయడం జరిగిందని చెప్పారు. ఇట్టి నిధులకు గాను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి ఆ పనుల గురించి తెలుపగా, వెంటనే సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించేందుకు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం రోడ్లు, భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి కలిసి పనుల గురించి తెలియజేసినట్లు చెప్పారు.

### విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

## -ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. రామగుండం 2 ఏరియా సెక్టార్-3లోని సింగరేణి స్కూల్ను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి ఏఐటియుసి గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ మరియు ఇతర నాయకులు సందర్శించారు. ఉద్యోగ కుటుంబాల పిల్లలకు ఉన్నతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాంతంలో సిబిఎస్ఈ విధానంతో స్కూల్ను ఈ ఏడాది నుంచి ప్రారంభించనున్న తరుణంలో స్కూల్లోని ఇన్ఫ్రస్ట్రక్చర్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గేమ్స్ రూమ్ వంటి వసతులను పరిశీలించారు. తొలిదశ అడ్మిషన్లు, స్కూల్ బస్సుల కోసం టెండర్ ప్రక్రియను మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, వర్క్ షాప్ ఎజిఎం ఎర్రన్న, యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, ముష్కె సమ్మయ్య, బాజీ సైదా, అలాగే ఆర్జీ-2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ ఏంఆర్ సి రెడ్డి, జిఎం కమిటీ సభ్యులు గంధం సాంబశివరావు, నాయకులు మోటపలుకుల మహేందర్, చిట్టెంపెల్లి మహేందర్, రమేష్ మరియు డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

### ఎటువంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలి

**సూర్య, కొత్తపల్లి.**

రాజీవ్ యువ భరోసా పథకంలో ఎటువంటి షరతు లు లేకుండా ఎస్సీ ,ఎస్టీ, బీసీ యువతకు రుణాలు మంజురు చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ,సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో కోరారు. సిబిల్ స్కోర్ నిబంధనను తీసి వేయాలని పేర్కొన్నారు.